# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 259

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | బుధవారం 19, మార్చి 2025 | పేజీలు 7


# గులాబీ.. ? గుబాళించేనా

**23న నగరానికి కేటీఆర్ రాక**  **పార్టీపై ఎమ్మెల్సీ ఎన్నికల ఎఫెక్ట్**

**ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం**  **సంస్థాగత బలోపేతంపై దృష్టి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకోవడం కోసం పార్టీ శ్రేణులు తహతహలాడుతున్నాయి. ఉద్యమ పార్టీకి ఆది నుంచి అండగా ఉంటూ వస్తున్న ఉమ్మడి జిల్లాలో కొంతకాలంగా పార్టీ బలహీనపడుతూ వస్తోంది. ఇటీవల జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండటంతో పార్టీ క్యాడర్ మొత్తం అటు కాంగ్రెస్ .. ఇటు బీజేపీకి అనుకూలంగా చీలిపోయింది. అనూహ్యంగా బీజేపీ ఈ రెండు స్థానాలను దక్కించుకొని రానున్న రోజుల్లో తామే బలమైన శక్తిగా నిలుస్తామనే సంకేతాలను పంపడంతో ఇప్పుడు బీఆర్ఎస్ పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కగా మారింది. కాంగ్రెస్, బీజేపీ లను తట్టుకొని రానున్న స్థానిక సంస్థల, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఎన్నికల్లో ఏ మేరకు గట్టిపోటీనివ్వగలమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ ఆవిర్భవించి పాతికేళ్ళు పూర్తయిన సందర్భంగా వచ్చే నెల 27న వరంగల్ లో సిల్వర్ జూబ్లీ పేరిట లక్షలాది మందితో బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభ నిర్వహణ గురించి చర్చించేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 23న ఆదివారం కరీంనగర్ జిల్లాకేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2



పాతికేళ్ళ ప్రస్తానంలో బీఆర్ఎస్ పార్టీ అనేక ఆటుపోట్లను చవిచూసింది. కరీంనగర్లో తొలిసారిగా నిర్వహించిన సింహగర్జన విజయవంతం తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ వెనుకడుగు వేయలేదు. ఎన్నికలు, ఉప ఎన్నికలు జరిగిన ప్రతీసారి సత్తా చాటుతూ వచ్చింది. ఇతర ప్రాంతాల్లో దెబ్బతిన్నా కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండగా నిలిచింది. పార్టీ రెండు సార్లు అధికారంలోకి రాగలగడానికి ప్రధాన కారణం ఉమ్మడి జిల్లా నుంచి ప్రజలు చూపిన ఆదరణే. 13 స్థానాలకు గాను రెండుసార్లు 12 స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోగలగడం వల్లే బీఆర్ఎస్ రెండోసారి కూడా అధికారాన్ని చేజిక్కించుకో గలిగింది. మూడవ సారికి వచ్చేసరికి ప్రతికూల ఫలితాలు వచ్చాయి. కేవలం 5 స్థానాలు మాత్రమే గెలుచుకోగా.. అందులో ఒకరు ఇటీవలే కాంగ్రెస్ పార్టీ కండువాను కూడా కప్పుకోవడంతో కేవలం నాలుగు స్థానాలకే పరిమితమైంది. పార్లమెంట్ స్థానాలు పత్తా లేకుండా పోయాయి. పదవుల్లో ఉన్న ఎమ్మెల్సీలు పార్టీ మారగా.. ఎన్నికలు జరిగిన వాటికి కూడా పార్టీ దూరంగా ఉండటం.. మిగిలిన ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో స్పెషలాఫీసర్ల పాలన కొనసాగుతుండటంతో ఇప్పుడు గులాబీ నేతల సంఖ్య వేళ్ళ మీద లెక్కించేలా మారింది. అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా ముగియగా.. త్వరలో స్థానిక సంస్థల, మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికలు జరగనుండటంతో పార్టీని కింది స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా పార్టీ అధినాయకత్వం నిర్ణయం తీసుకున్నది.



## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- బీసీ బిల్లుకు శాసనసభ ఆమోదం
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు
- పలుచోట్ల మిఠాయిల పంపిణీ
- పొన్నం కృషి ఫలితమే: జిల్లా కాంగ్రెస్ నేతలు

2

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎట్టకేలకు బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభలో ఆమోదముద్ర వేసింది. విద్యా ఉద్యోగ నియామకాల్లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీ ఆమోదం తెలపడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉంటున్న బీసీ రిజర్వేషన్ ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు రూపొందించి ఆమోదించడంతో సర్కారు బీసీల పక్షపాతి అని రుజువైంది. రాహుల్ గాంధీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పకడ్బందీగా కులగణన చేపట్టి ఎవరెంత వారికంత అనే నినాదంతో ముందుకు సాగి బీసీ బిల్లుకు ఆమోదముద్ర తెలిపి బీసీల గుండెల్లో ఆ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోయింది. ఎన్నో ఏళ్లుగా బీసీల జనాభాకు తగ్గ రిజర్వేషన్లు లేకపోవడంతో ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనకబడి పోయారు. గత ప్రభుత్వాల హయాంలో ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలంతా సంఘటితమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి వారి కలను నెరవేర్చుకున్నారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్



3

## బొమ్మ వెంకన్నకు ఘన నివాళులు

మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మున్నూరుకాపు సంఘం నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మున్నూరు కాపుల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించి

# గులాబీ గుబాళించేనా..?

- 23న నగరానికి కేటీఆర్ రాక
- పార్టీపై ఎమ్మెల్సీ ఎన్నికల ఎఫెక్ట్
- ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం
- సంస్థాగత బలోపేతంపై దృష్టి

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

*ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకోవడం కోసం పార్టీ శ్రేణులు తహతహలాడుతున్నాయి. ఉద్యమ పార్టీకి ఆది నుంచి అండగా ఉంటూ వస్తున్న ఉమ్మడి జిల్లాలో కొంతకాలంగా పార్టీ బలహీనపడుతూ వస్తోంది. ఇటీవల జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండటంతో పార్టీ క్యాడర్ మొత్తం అటు కాంగ్రెస్ .. ఇటు బీజేపీకి అనుకూలంగా చీలిపోయింది. అనూహ్యంగా బీజేపీ ఈ రెండు స్థానాలను దక్కించుకొని రానున్న రోజుల్లో తామే బలమైన శక్తిగా నిలుస్తామనే సంకేతాలను పంపడంతో ఇప్పుడు బీఆర్ఎస్ పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కగా మారింది. కాంగ్రెస్, బీజేపీ లను తట్టుకొని రానున్న స్థానిక సంస్థల, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఎన్నికల్లో ఏ మేరకు గట్టిపోటీనివ్వగలమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ ఆవిర్భవించి పాతికేళ్ళు పూర్తయిన సందర్భంగా వచ్చే నెల 27న వరంగల్ లో సిల్వర్ జూబ్లీ పేరిట లక్షలాది మందితో బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభ నిర్వహణ గురించి చర్చించేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 23న ఆదివారం కరీంనగర్ జిల్లాకేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది.*

పాతికేళ్ళ ప్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ అనేక ఆటుపోట్లను చవిచూసింది. కరీంనగర్లో తొలిసారిగా నిర్వహించిన సింహగర్జన విజయవంతం తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ వెనకడుగు వేయలేదు. ఎన్నికలు, ఉప ఎన్నికలు జరిగిన ప్రతీసారి సత్తా చాటుతూ వచ్చింది. ఇతర ప్రాంతాల్లో దెబ్బతిన్నా కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండగా నిలిచింది. పార్టీ రెండు సార్లు అధికారంలోకి రాగలగడానికి ప్రధాన కారణం ఉమ్మడి జిల్లా నుంచి ప్రజలు చూపిన ఆదరణే. 13 స్థానాలకు గాను రెండుసార్లు 12 స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోగలగడం వల్లే బీఆర్ఎస్ రెండోసారి కూడా అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. మూడవ సారికి వచ్చేసరికి ప్రతికూల ఫలితాలు వచ్చాయి. కేవలం 5 స్థానాలు మాత్రమే గెలుచుకోగా.. అందులో ఒకరు ఇటీవలే కాంగ్రెస్ పార్టీ కండువాను కూడా కప్పుకోవ డంతో కేవలం నాలుగు స్థానాలకే పరిమితమైంది. పార్లమెంట్ స్థానాలు పత్తా లేకుండా పోయాయి. పదవుల్లో ఉన్న ఎమ్మెల్సీలు పార్టీ మారగా.. ఎన్నికలు జరిగిన వాటికి కూడా పార్టీ దూరంగా ఉండటం.. మిగిలిన ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో స్పెషలాఫీసర్ల పాలన కొనసాగుతుండటంతో ఇప్పుడు గులాబీ నేతల సంఖ్య వేళ్ళ మీద లెక్కించేలా మారింది. అసెం బ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా ముగి యగా.. త్వరలో స్థానిక సంస్థల, మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికలు జరగనుండటంతో పార్టీని కింది స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా పార్టీ అధినాయకత్వం నిర్ణయం తీసుకున్నది.



## వరంగల్ సభ ద్వారా శ్రీకారం..

ముఖ్యమంత్రి పదవి నుంచి పార్టీ అధినేత కేసీఆర్ తప్పుకున్న తర్వాత ప్రజాక్షేత్రానికి పూర్తిగా దూరంగా ఉంటున్నారు. 15 మాసాల కాలంలో కేవలం రెండుసార్లు మాత్రమే అసెంబ్లీలో అడుగుపెట్టిన కేసీఆర్ ఫాంహౌజ్ నుంచి జిల్లాల వారీ నేతలతో సమావేశమై చర్చిస్తున్నారు. అనేక చోట్ల నుంచి ప్రభుత్వ, కాంగ్రెస్ పార్టీ నుంచి వేధింపులు వస్తున్నాయంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా కేసీఆర్ ఏనాడూ స్పందించిన దాఖలాలు లేవు. ఒక దశలో కేసీఆర్ శకం ముగిసిందనే ప్రచారం కూడా జరిగింది. అయితే పార్టీ ముఖ్య నేతలందరూ కూడా కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్న నేపథ్యంలో ఆయన కూడా తిరిగి ప్రజాక్షేత్రం వైపు అడుగులు వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. పార్టీ ఆవిర్భవించి పాతికేళ్ళు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాకేంద్రంలో లక్షలాది మందితో బహిరంగసభను విజయవంతం చేయడం ద్వారా పార్టీకి ప్రజల్లో పలుకుబడి తగ్గలేదని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటికే పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ భవన్ లో సమావేశమై ఈ సభ విజయవంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## రంగంలోకి కేటీఆర్..

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దశాబ్దకాలం ఏనాడూ పార్టీ కార్యకలాపాలను సీరియస్ గా తీసుకోలేకపోయిన కేటీఆర్ గడిచిన 15 మాసాలుగా పార్టీ బాధ్యతలను ఒంటిచేత్తో నిర్వహించాల్సి వస్తోంది. ఎక్కడ ఏ సమస్య వచ్చినా.. ఎన్ని అరోపణలు వచ్చినా.. అవినీతికి సంబంధించి విమర్శలు వెల్లువెత్తుతున్నా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ధీటుగా సమాధానాలు.. కౌంటర్ ఇస్తూ పార్టీ క్యాడర్ లో ఉత్సాహాన్ని తగ్గకుండా జాగ్రత్త పడుతున్నారు. ఒకవైపు హరీష్ రావుతో కలిసి పార్టీ వ్యవహారాలను చక్కబెట్టుకుంటూనే పార్టీ బలపడాలంటే రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయాలే కీలకమని గుర్తించిన కేటీఆర్ ఆ దిశగా పావులు కదుపుతున్నారు. ఒకవైపు జిల్లాల నేతలతో తరుచూ మంతనాలు జరుపుతూ వాతావరణం తమకు అనుకూలంగా మలుచుకోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. తాజాగా వరంగల్ సభను టార్గెట్ గా పెట్టుకొని జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో సంస్థాగత లోపాలు.. సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు వీలు కలుగుతుందనే ఉద్దేశ్యంతోనే జిల్లాల పర్యటకు కేటీఆర్ శ్రీకారం చుట్టారని తెలుస్తోంది.

## 23న కరీంనగర్‌లో సమావేశం..

**ఈ నెల 20న సూర్యాపేట జిల్లాతో పార్టీ సమావేశాల నిర్వహణకు శ్రీకారం చుడుతున్న కేటీఆర్ 23న ఆదివారం కరీంనగర్ కు రానున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత అన్ని ఉమ్మడి జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించడం ద్వారా పార్టీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. సెంటిమెంట్ కు పెట్టని కోటగా నిలిచి రెండున్నర దశాబ్దాల పాటు అండగా నిలుస్తూ వచ్చిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ పూర్వవైభవం సాధించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మూడు మంత్రి పదవులు ఉమ్మడి జిల్లాకు కట్టబెట్టి జిల్లాకు పార్టీ ఇస్తున్న ప్రాధాన్యతను కూడా చెప్పకనే చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ మినహా బీజేపీకి అసెంబ్లీలో ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యమే లేని తరుణంలో తిరిగి అధికార కాంగ్రెస్ పార్టీని పక్కకు నెట్టి బలమైన శక్తిగా నిలువాలని బీఆర్ఎస్ నేతలు కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. వరంగల్ సభ తర్వాత గ్రామ, మండల, జిల్లా కమిటీలను కూడా నియామకం చేపట్టడం ద్వారా పార్టీ శ్రేణులను రానున్న ఎన్నికల సమరానికి సన్నద్ధం చేయాలనే వ్యూహంతో బీఆర్ఎస్ అధినాయకత్వం కసరత్తు చేస్తోంది.**

## స్పందన వస్తుందా...?

**ఒకప్పుడు పిలుపు ఇవ్వగానే పదుల నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు నేతలతో సంబంధం లేకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అయితే అధికారంలో ఉన్న పదేళ్ళు పదవుల్లో ఉన్న నేతలందరూ తమ అనుచరగణానికే పెద్దపీట వేసి.. పార్టీ కోసం సర్వం కోల్పోయిన వారి గురించి కనీసం ఆలోచన కూడా చేసిన దాఖలాలు లేకపోవడంతో చాలా మంది ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వంపై విసుగుతో ఉన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా .. లేకున్నా కూడా కార్యకర్తల గురించి .. వారి కష్టనష్టాల గురించి ఆలోచన కూడా చేయకపోవడాన్ని జీర్ణించుకోలేక పార్టీ కిందిస్థాయి క్యాడర్ క్రమేపీ రాజకీయాలకే దూరంగా ఉండిపోతుండటం రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారనున్నది. జిల్లాకేంద్రంలో గంగుల కమలాకర్ .. సిరిసిల్లలో కేటీఆర్ మినహా మిగిలిన ఎక్కడా కూడా క్యాడర్ కు అండగా నిలిచే నేతలే కానరాని పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సరికొత్త వ్యూహం ఉమ్మడి జిల్లాలో ఏ మేరకు ఫలిస్తుందన్నది వేచి చూడాల్సిందే.**



# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- బీసీ బిల్లుకు శాసనసభ ఆమోదం
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు
- పలుచోట్ల మిఠాయిల పంపిణీ
- పొన్నం కృషి ఫలితమే: జిల్లా కాంగ్రెస్ నేతలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎట్టకేలకు బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభలో ఆమోదముద్ర వేసింది. విద్యా ఉద్యోగ నియామకాల్లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీ ఆమోదం తెలపడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉంటున్న బీసీ రిజర్వేషన్ ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు రూపొందించి ఆమోదించడంతో సర్కారు బీసీల పక్షపాతి అని రుజువైంది. రాహుల్ గాంధీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పకడ్బందీగా కులగణన చేపట్టి ఎవరెంత వారికంత అనే నినాదంతో ముందుకు సాగి బీసీ బిల్లుకు ఆమోదముద్ర తెలిపి బీసీల గుండెల్లో ఆ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోయింది. ఎన్నో ఏళ్లుగా బీసీల జనాభాకు తగ్గ రిజర్వేషన్లు లేకపోవడంతో ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనకబడి పోయారు. గత ప్రభుత్వాల హయాంలో ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలంతా సంఘటితమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి వారి కలను నెరవేర్చుకున్నారు. బీసీ బిల్లుకు ఆమోద ముద్ర పడడం పట్ల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు బీసీ నాయకులు స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. సంబరాల్లో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, రహ్మత్ హుస్సేన్ మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి చర్ల పద్మ, డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు శాయిరి దేవన్న, వరహాల చారి, పొతుగంటి శ్రీనివాస్, అధికార ప్రతినిధి మాచర్ల ప్రసాద్, నాయకులు వంగల విద్యాసాగర్, రామిడి తిరుపతిరెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, నాగుల సతీష్, రామిడీ రాజిరెడ్డి, లింగంపల్లి బాబు, ఎండి సలీముద్దీన్, మహమ్మద్ అహ్మద్ అలీ, నెల్లి నరేష్, మెతుకు కాంతయ్య, మల్లికార్జున రాజేందర్, నిహాల్ అహ్మద్, మాదాసు శ్రీనివాస్, ఆకుల నరసయ్య, మంద నాగేష్, రాచర్ల పద్మ, రోల్ల సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ఒంటిపూట బడులపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ధిక్కరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటిపూట బడుల ఉత్తర్వులను దిక్కరిస్తూ కొన్ని ప్రైవేటు పాఠశాలలు రెండు పూటలు బడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు ఎండకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై డీఈవోను కలిసి వివరించామని, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు డీఈవో ఆదేశాల మేరకు ఎంఈవోలు పాఠశాలలను సందర్శించి తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బామాండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వర్ధన్, విగ్నేష్, జోనల్ ఇంచార్జిలు విష్ణు, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్నకు ఘనంగా నివాళులు

**పాల్గొన్న కుల సంఘ నేతలు**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మున్నూరుకాపు సంఘం నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మున్నూరు కాపుల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్న కు దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు



పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు చల్లా హరిశంకర్, పురుమళ్ళ శ్రీనివాస్, విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు బండారు వేణు, ఆకుల నర్సయ్య, కోల సంపత్, కొండపల్లి సతీష్,ముప్పిడి బాల కృష్ణ, కర్ర సూర్య శేఖర్, ముప్పిడి సునీల్, కళ్యాడపు ఆగయ్య, దుగ్గు మహేందర్ మునిపల్లి పనిత, ముప్పిడి సునీల్, శ్రీధర్, చిందం శ్రీనివాస్, అనరాసు కుమార్, దీపక్ ప్రశాంత్, మ్యాడం శివ కాంత్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నులో వడ్డీ మాఫీ చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలో ఆస్తిపన్నులపై ఉన్న వడ్డీ మాపి పథకాన్ని ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నగరంలోని 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి జిహెచ్ఎంసి పరిధిలోని ఇళ్లకు మాత్రమే వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు. మిగిలిన మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంక్షేమ పరిస్థితుల్లో మధ్యతరగతి సామాన్య ప్రజలు ఇంటి పన్నులు కట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. నగరంలో సామాన్యులు మధ్యతరగతి ఇంటి యజమానులపై ఒత్తిడి తీసుకొచ్చి ఇంటి పన్నులు వసూలు చేస్తున్న నగరపాలక అధికారులు లక్షల్లో బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం రావలసిన ఆస్తి పన్నులను వసూలు చేసేందుకు కఠిన చర్యలు



తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ చెందిన అధికారులు ఇంటి పన్ను వసూళ్ల విషయంలో పెట్టిన దృష్టి మౌలిక సదుపాయాల కల్పించడం విషయంలో కూడా దృష్టి సారించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, జెల్లోజి శ్రీనివాస్, ఇర్ఫాన్, నాయకులు గుండెల్లి రాజకుమార్, ఒడ్నాల రాజు, సత్తినేని శ్రీనివాస్, నయీమ్, నర్సింగారావు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ అన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 9 రోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షలకు ఉమ్మడి జిల్లా ఇంచార్జి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు. ముప్పై ఏళ్ల పోరాటంలో ఉన్న న్యాయాన్ని సుప్రీం కోర్టు గుర్తించి తీర్పు చెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణ ఫలితం మంద కృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు.కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని ఎస్సీ కులాలకు న్యాయం జరిగాలనే వర్గీకరణ పోరాటం జరిగిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారపు రాంచంధర్, తుంగ ఆంజనేయులు, దండు వరలక్ష్మీ, గుంటుకు జితేందర్, రేపాక బాబు, అలువాల సంపత్, నక్క లక్ష్మణ్, తడగొండ రమేష్, గడ్డం కొమురక్క, మస్టిన్ బాబురావు, మాట్లా మేఘనత్, బెజ్జంకి శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, గాలి బుచ్చమ్మ, వేల్పుల చిలుకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ 5,000లకు పెంచాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ఈపిఎఫ్ 25 కనీసం 1000 నుండి 5000 రూపాయల కీ పెంచి దానికి కరువుబత్యం జోడించాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరెట్ ఎదుట ధర్నా చేపట్టారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తుల విక్రయాలపై తక్షణమే నిషేధం విధించాలన్నారు. ఆశ అంగన్వాడి వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనం ఇచ్చి సామాజిక భద్రత కల్పించాలని అసంఘటితరంగానికి బోర్డులను ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమం విస్మరించే ప్రభుత్వాలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కర్ణ కంటి సత్యం, తాటికొండ తిరుపతి, మొగిలిపాలెం తిరుపతి, వైద్యుల రమణయ్య, మాడిశెట్టి గంగాధర్ నక్క అరుణ్, కరుణాకర్ మహేందర్ రాజు పాల్గొన్నారు.



## కేరళలాగే పట్టణ ప్రాంతాలలో ఉపాధి కల్పించాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కేరళ రాష్ట్రం వలె తెలంగాణ రాష్ట్రంలో కూడా పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీని నిర్వహించ లని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశము కామ్రేడ్ సుంకరి సంపత్ అధ్యక్షతన ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో కార్పొరేషన్ పరిధిలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలను విలీనం చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న ఉపాధిహామీ కార్మికులకు టెక్నికల్ గా పట్టణ ప్రాంతంలో ఉన్నారు కాబట్టి ఉపాధి హామీ చట్టం వర్తించదని అధికారులు పని కల్పించడం లేదు దీనితో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విలీన గ్రామాల లో ఉన్న కార్మికులకు ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. సాంకేతికంగా పట్టణాలుగా మారిన ఆ గ్రామాలలో ఇంకా కూలీల జీవితాలలో మార్పు ఏమి రాలేదని అందుకే అధికార యంత్రాంగం వీరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న విధంగా పనిముట్లు పని ప్రాంతాలలో నీడ సౌకర్యం త్రాగునీరు సౌకర్యం ప్రథమ చికిత్స కిట్టు తదితరులు అందుబాటులో ఉంచడం లేదన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ కల్పించే అంతవరకు సమరశీల పోరాటాలు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కార్యదర్శి గుడికందుల సత్యం జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రాయకంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి

**అసెంబ్లీలో రైతుల గోడు వినిపించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ రైతుల ఆందోళనకు కారణమైన కాలువ సమస్యను వెంటనే తీర్చాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారంనాటి సభలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. పంట పొలాలు ఎండిపోకుండా కాలువ నిర్మాణం చేపట్టి నీరందించాలని పెద్దలింగాపూర్ రైతులు ఆందోళనలు చేపట్టారని, వారి సమస్యకు శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కాలువ సమస్యకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ఆరోపించారు. రెండు పర్యాయాలు మానకొండూర్ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్దలింగాపూర్ రైతుల గోడును పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఆడుడు, పాడుడు, ఎగురుడు, దునుకుడు, తిరుగుడుతోనే కాలం గడిపారే తప్ప దేనికీ పనికి రాలేదని ఆయన వ్యంగ్య విమర్శ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దలింగాపూర్ రైతులు కోరుకుంటున్న కాలువ నిర్మాణానికి అవసరమైన 24 ఎకరాల భూమిని రైతుల నుంచి ఎందుకు సేకరించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కాలువ నిర్మాణం కోసం భూసేకరణ చేయకుండా, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించకుండా ఆ మాజీ



ఎమ్మెల్యే ఇప్పుడు పెద్దలింగాపూర్ గ్రామ ప్రజలు, రైతులను ఉసిగొల్పి వారిచే ధర్నాలు చేయించడం విడ్డూరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాన్ని కప్పిపుచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చూపించే ప్రయత్నం చేయడం అవమానకరమని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ పెద్దలింగాపూర్ రైతుల కాలవ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పీకర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మానకొండూర్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ కు చెందిన ఉద్దండ నాయకులు ఒక వైపున హరీష్ రావు (సిద్ధిపేట), మరో వైపున కేటీఆర్ (సిరిసిల్ల) ఉన్నప్పటికీ వారి హయాంలో అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయన మానకొండూర్ కు ఒక హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, హై లెవల్ బ్రిడ్జిల మంజూరులో తమకు చోటు కల్పించాలని ఆయన కోరారు.

**పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి సమ్మతి**

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ రైతుల సాగునీటి కష్టాలు ఇక తీరనున్నాయి. కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సమ్మతించడమే ఇందుకు కారణం. పెద్దలింగపూర్ గ్రామ రైతుల సాగునీటి సమస్య తీర్చడానికి వెంటనే కాలువ నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి పెద్దలింగాపూర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాలువ నిర్మాణ ఆవశ్యకతతోపాటు గత ప్రభుత్వంలో చర్యల లేమిని మంత్రికి వివరించారు. సమస్యలు ఆసాంతం విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పెద్దలింగపూర్ లో సాగునీటి కాలవ నిర్మాణానికి భూమి కేటాయింపుతోపాటు కాలువ నిర్మాణం పూర్తి కోసం రూ.3.19 కోట్ల రూపాయలు మంజూరు ఆమోదం తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్న 300 మంది కార్మికులు జిల్లా ఉపాధ్యక్షులు యు.శ్రీనివాస్, గుడికందుల సత్యం ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరారు 20 సంవత్సరాలుగా సీఐటీయూలో కొనసాగిన కార్మికులు కొద్దిమంది వ్యక్తుల మాయమాటలు నమ్మి ఇతర సంఘంలోకి వెళ్లారని, తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తిరిగి తమ మాతృ సంస్థలోకి జైనింగ్ అయ్యారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యు. శ్రీనివాస్, గుడికందుల సత్యం కార్మికులకు కండువాలు కప్పి సిఐటియులోకి ఆహ్వానించారు. సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని 3 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని, నెలకు 4 సెలవులు కార్మికులు తమ అవసరాలరీత్యా ఇష్టం వచ్చినప్పుడు వాడుకునే వెసులుబాటు ఉండగా వారానికి ఒక సెలవు వాడుకోని యెడల సెలవు దినాలను రద్దు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు సుగుణ, రేఖ, పి.అంజలి, రాజు, రమేష్, కళ, కొమ్ముల శ్రీను, పుష్ప, శేఖర్, రవి, రాజేశ్వరి, జమున, శంకరమ్మ, లత, ఎన్.శారద, సరళ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్టు

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పదిహేను నెలల కాలం గడుస్తున్నది,అడ్డగోలు హామీలు, ప్రజలను మభ్యపెట్టే పథకాలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో ప్రశ్నించే గొంతులను అణచివేసే పనిలో పడిందని బీఆర్ఎస్వి నాయకులు అన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని,నైతిక హక్కులకు భంగం కలిగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అలాగే విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టులు.విశ్వవిద్యాలయల్లో నిర్బంధాలు కాగితాలకే పరిమితమైన డిక్లరేషన్లు. అని మండిపడ్డారు. ప్రజా గొంతుకలై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను అణచివేసే పనిలో ప్రభుత్వం ఉందని ఆవేశం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో అక్కేన్నపేట మండల బీఆర్ఎస్వి అధ్యక్షులు పుల్లూరి శ్యామ్,హుస్నాబాద్ అధ్యక్షులు పల్లె నవీన్ కుమార్, అక్కన్నపేట బీఆర్ఎస్వి పార్టీ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల సంపత్, బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి యం.డి అజీజ్, కోశాధికారి గుడాల పవన్ కళ్యాణ్ ఉన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలతో పాటు భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు.

## కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

**సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రానున్న కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటె దుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని,కరీంనగర్ కార్పొరేషన్ లో గత పాలక వర్గం హయాంలో జరిగిన స్మార్ట్ సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలని సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఐ కరీంనగర్ నగరంలోని సిపిఐ శాఖ కార్యదర్శుల సమావేశం పైడిపల్లి రాజు అధ్యక్షతన బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరంలోని 60 డివిజన్లలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త శాయశక్తుల కృషి చేయాలని ఆయన కోరారు. నగరంలో ఇప్పటికీ చాలామందికి 500 రూపాయల గ్యాస్ పథకం అమలు కావడం లేదని, 200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ కూడా అమలు జరగడంలేదని అర్హులైన పథకాలు అందని ప్రజలందరినీ సమీకరించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ,న్యాలపట్ల రాజు,నలువాల సదానందం, సాయివేణి రాయమల్లు, చెంచలమురళి, కసి బోజుల సంతోష్ చారి, గామినేని సత్తయ్య, టి.సదయ్య, జి.సాంబరాజు, టీ.సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# పొన్నంకు బాధ్యత లేదా...?

**కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లాకు సింహాద్వారం,కూత వేటు దూరంలో ఉన్నటువంటి తిమ్మాపూర్ మండల కేంద్రం లో గల ఆర్ టిసి బస్టాండ్ ముందర నెలకొల్పిన మహనీయుల విగ్రహాలు తొలగించాలని గత 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నా కూడా స్పందించక పోవడం పై స్థానికుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు భాద్యత లేదా? అంటూ కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతుగా మంగళవారం బీజేపీ జిల్లా పార్టీ పక్షాన హాజరైన సునీల్ రావ్ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాం వ్యవస్థ కు  మూలమైన అంబేద్కర్, తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహలను నెలకొల్పి రెండేళ్లు దాటుతున్నా కూడా అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం చాలా శోచనీయమన్నారు. మహనీయుల విగ్రహలు నెలకొల్పడమంటే వారి చరిత్ర ను భావితరాలకు తెలపడమేనని అన్నారు.నగర పాలక సంస్థ ఆధ్వ ర్యంలో ఎన్నో చోట్ల మహనీయుకు సంబందించిన విగ్రహాలను పార్టలకతీతంగా ఏర్పాటు చేసామని తెలిపారు. కానీ తిమ్మాపూర్ మండలం లో ఏర్పాటు చేసిన విగ్రహా విషయలో గత ఎమ్మెల్యే, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ విగ్రహల ముసుగులు తొలగించడంలో ఆశ్రద్ధ వహించడం చాలా భాదాకరమన్నారు. ముసుగులు తొలగించడం లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి పూర్తి భాద్యత తీసుకోవాలని పేర్కొన్నారు.



## జమిలితో ఒకేసారి ఎన్నికలు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం  వల్ల   దేశానికి లాభమే తప్ప నష్టం లేదని,  పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయప్రాంగణంలోజరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల  పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,జంగ సునీల్ రెడ్డి,అన్నాడి రమణారెడ్డి,సిరిసిల్ల నర్సయ్య,గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జాడి రాజు,వర్ణ దేవేందర్ రెడ్డి,బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## పొన్నం చిత్రపటానికి క్షీరాభిషేకం

**కరీంనగర్, ఎలగండల్ టైమ్స్:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితంగానే స్థానిక సంస్థల్లో విద్యా, ఉద్యోగాలలో42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలపడం పై బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి తెలంగాణ చౌక్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు తర్వాత శాసనసభల్లో బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని కొనియాడారు. పెంచిన 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం ఆమోదం తెలపడానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర సహాయక హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ అఖిలపక్ష ఎంపీలతో కలిసి పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదం అయ్యేలా చూడాలని సమన్వయంగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారాజు రాకేష్ చారి ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జివిస్ ఆనంద్ , ఉపాధ్యక్షులు దుంపట్టపల్లి మురళి , బియ్యని తిరుపతి , మహేష్ తో పాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రంజన్ల పంపిణీ



**కరీంనగర్ టౌన్ ఎలగందుల టైమ్స్:** నగరంలో కూలి పని చేసుకుంటూ గుడిసెల్లో నివసించే నిరుపేద కుటుంబాలకు మంగళవారం ఎలగందుల కవిత అశోక్ సహకారంతో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రంజన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వప్న శ్రీనివాస్ అనురూప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు తీర్మానం హర్షణీయం

**కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేష్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు తీర్మానం దేశ చరిత్రలోనే లిఖించదగిన రోజు అని యావత్ తెలంగాణ బీసీ ప్రజలు హర్షించదగ్గ రోజు అని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లో బీసీ లు అందరికీ స్థానిక రాజకీయాలలో ఉద్యోగ అవకాశాలతో 42 శాతం రిజ్వేషన్లను కల్పించే ఉద్దేశం తో ఈ బిల్లును ఆమోదింపచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి బిసి వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌కి, ఐ టి ఇండస్ట్రియల్ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా బిసిల అసమానలతను గుర్తించి కులగణన చేయడం అవశ్యకమని చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టింది అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లో కేబినెట్ లో కులగనన చేయాలని ప్రతిపాదన తీసుకువచ్చి  సంవత్సర కాలంలోనే  కులగనన పూర్తి చేసిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వం ది అని తెలిపారు.

## రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవం హర్షణీయం

**హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ బీసీ సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ బీసీ యువజన సంఘం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవం అయినందున తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి తెలంగాణ బీసీ సంఘం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఉద్యమ అభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా టి.రాజ్ కుమార్ బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న బీసీ జాతికి ఇది చారిత్రాత్మకమైన రోజు అని బీసీలకు 42% రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాలలో రావడం శు భపరిణామమని తెలియజేస్తున్నానని అన్నారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, జాతీయ స్థాయిలో కులగరణ జరగనున్న నేపథ్యంలో చట్టసభలలో బీసీ బిల్లు కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఆ దిశగా తెలంగాణ బీసీ సంఘం అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటుందని అన్నారు.



## పోలీస్ కమిషనర్‌ను కలిసిన టిఎన్జీవో నాయకులు

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్:** కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ని మంగళవారం ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఎంప్లాయిస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. లక్ష్మణరావు కిరణ్ కుమార్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజేష్ భరద్వాజ్ శంకరయ్య పాల్గొన్నారు.



## జ్యోతిబాపూలే పార్కును సందర్శించిన కమిషనర్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్‌లోని జ్యోతిబా పూలే పార్కును మంగళవారం కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ సందర్శించారు. పార్కులో పర్యటించి తనిఖీ చేశారు. పార్కు నిర్వహణ సరిగా లేకపోవడంతో స్థానికంగా ఉన్న సిబ్బందిని ప్రశ్నించారు. అనుమతి లేకుండా పార్కులో స్టాల్స్ ఏర్పాచేశారుయడంతో పాటు పార్కు నిర్వహణ సరిగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కులో ఉన్న పూల మొక్కలు, గ్రీనరీకి సమయం ప్రకారం నీరు అందించడంతో పాటు గ్రాస్ కట్టింగ్ చేసి పరిశుభ్రతను పాటించేలా అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్ పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మరియు మైనార్టీ సోదరులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పేరుతో సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో నగరంలోని కారానగడ్డలోని గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాని కి హాజరైన పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కు మార్ మాట్లాడుతూ నిన్నటి రోజు అసెంబ్లీలో చారి త్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షాన్ని వ్య క్తం చేస్తూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మం త్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.

# రసమయి ఒళ్ళు దగ్గర పెట్టుకో..

**జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ సవాల్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన శాస్తి చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి పీహెచ్డీ చదివిన వ్యక్తికి ఎల్వోసీ మీద సీఎంఆర్ఎఫ్ మీద కనీస విషయ పరిజ్ఞానం లేకపోవడం బాధాకరమని, అసలు ఎల్వోసీలు ఏ ఆసుపత్రులకు ఇస్తారో తెలియని వ్యక్తి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఏ విధంగా పని చేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు, ముఖ్యంగా నిమ్స్ లాంటి ఆసుపత్రులకు ఇచ్చే ఎల్ ఓ సి లలో ఎవరి ప్రమేయం ఉండదని నేరుగా ప్రభుత్వం నుండి ఆసుపత్రికి డబ్బులు వెళతాయి అన్న కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి రసమయి బాలకిషన్ అని ఆయన అన్నారు. ఉన్నత విద్యావంతుడు డాక్టర్ అయిన కవంపల్లి సత్యనారాయణ గారు మానకొండూరు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఒక ఆరోగ్య ప్రదాతగా మారి కుల మతాలకతీతంగా వేల మందికి ఆసుపత్రి ఖర్చులకు ఎల్‌ఓసిలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పిస్తుంటే అది చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ వాటిలో కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతుందని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వారు చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన బహిరంగ చర్చకు సిద్ధమని, రసమయి బాలకిషన్ కు దమ్ముంటే పూర్తి ఆధారాలతో సహా అలుగునూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వచ్చి ఆయన గౌరవ ఎమ్మెల్యే గారిపై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో అదే అంబేద్కర్ విగ్రహం దగ్గర ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే గారికి మరియు మానకొండూరు నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జీడి రమేష్, మీసాల సాయిలు,దండి రవీందర్, అస్తపురం రమేష్, దుబ్బాసి కుమార్,సముద్రాల అజయ్, బోయినపల్లి చంద్రయ్య, మెరుగు సంపత్, అందే పరశురాములు, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్ కుమార్, బత్తుల రాజకుమార్, అక్కపల్లి మల్లేశం, దావ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవవైవిధ్యం తక్షణావసరం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ పిచ్చుకల దినం 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై, మాట్లాడుతూ పిచ్చుకలు పర్యావరణ మిత్రులని తెలిపారు. నేడు జీవవైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిధ్యం కాపాడడంలో పిచ్చుకల పాత్ర కీలకమని, పిచ్చుకలు పర్యావరణానికి స్నేహితులుగా ఉపయోగపడుతూ మానవులకు ఎంతో మేలు చేస్తున్నాయని వారు తెలిపారు. కేవలం పిచ్చుకలనే కాదు మనతోపాటు ప్రకృతిలోని అన్ని జీవరాశులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెద్ద ప్రాణులు చిన్న ప్రాణులు అనే అంతరం లేకుండా అన్ని ప్రాణులను కాపాడుకోవడమే అసలైన మూల సూత్రంగా కార్యక్రమాలను చేపట్టుకోవాలని, దీనివలన విద్యార్థుల్లో ప్రతి ప్రాణిని కాపాడుకోవాలనే భావన పెంపొందుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే అది మనలను రక్షిస్తుందని వారు తెలిపారు.

## బీసీ బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

**గీకురు రవీందర్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** శాసన సభా సమావేశాల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ పెంచుతూ ప్రవేశ పెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల తెలంగాణ బీసీ సమాజం హర్షాన్ని వెలిబుచ్చుతోంది. బీసీ బిల్లు ఆమోదం పట్ల సంతోషాన్ని తెలియ పరుస్తూ చిగురుమామిడి మండల కేంద్రములో కాంగ్రెస్ మండల పార్టీ, బీసీ సంఘాల నాయకులు స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ కామారెడ్డి తీర్మానానికి కట్టుబడి బీసీ కుల గణన చేపట్టి బీసీ లకు 42% రిజర్వేషన్ పెంచుతూ ప్రవేశ పెట్టిన బిల్లు దేశ చరిత్రలోనే చరిత్రత్మాక ఘట్టమని అన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అంశాల్లో అభ్యున్నతి చెందుటకు ఈ బీసీ బిల్లు



దోహదపడుతుందని ఆయన అన్నారు. విద్యా, ఉద్యోగాల పరంగా, రాజకీయంగా స్థానిక సంస్థల్లో వార్డు మెంబర్ నుండి నగర మేయర్ వరకు వివిధ ప్రజా ప్రదినిధుల ప్రాతినిధ్యములో 42% రిజర్వేషన్ కోసం రెండు బిల్లులు ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ పొన్నం సంపత్, పూదరి వేణుగోపాల్ గౌడ్, పీచు మల్లారెడ్డి, కోనేటి రాములు, బెజ్జంకి అంజయ్య. పొలు శ్రీనివాస్, దులుమిట్ట నరసింహారెడ్డి, పిట్టల రాజు, జీల సంపత్, పెసరి శ్రీనివాస్. సంపత్ రెడ్డి. భగవాన్ ప్రసాద్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న 6 వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగారం రోడ్డులో గల బొమ్మ వెంకన్న విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అధికారం ఉన్న లేక పోయిన హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం బొమ్మ వెంకన్న ఎంతో కృషి చేశారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. పార్టీలకతీతంగా బొమ్మ వెంకన్నకు అభిమానులను ఉన్నారన్నారు. గెలుపోటములు కాకుండా ప్రజలకు సేవా చెయ్యాలని బొమ్మ వెంకన్న అనేవారని తెలిపారు. ఆయన మార్గదర్శకత్వంలో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. హుస్నాబాద్ శాసన సభ్యుడిగా బిసి రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ప్రాంతానికి దక్కిందన్నారు. బొమ్మ వెంకన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ముందుకు వెళ్లాలన్నారు.**




24hr
SERVICE
- EVERYDAY -
Are you Ignoring
Mosquito Bites?
Mosquito Season may
bring upon the
Dengue Scare
Consult our Senior General Physician
If Your Experiencing
FEVER | SEVERE HEADACHES | ACHES & PAINS | RASHES
Helpline
9985 104 108
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
Behind Civil Hospital, Karimnagar